

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 09, అక్టోబర్ 2025 పేజీలు - 8


ఈ నెల 9న మొదటి విడత జడ్పిటిసి, ఎంపీటీసీ

## ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధం

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

*ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో*



రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 9న మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి తెలియజేశారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం జారీ చేయనున్న మొదటి విడత జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలియజేస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి విడతన 18 జెడ్పిటిసిలు, 196 ఎంపీటీసీల స్థానాలకు నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇందుకు సంబంధించి ఆర్ఓ, ఏఆర్ఓ, ఎంపీడీవోలకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని, జిల్లా ఎస్పీతో కలిసి నామినేషన్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పోలీస్ ద్వారా బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. జెడ్పిసిఈఓ శ్రీనివాస్ రావు, డిపిఓ వెంకయ్య, అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పత్తి కొనుగోలు రైతులు ఇబ్బందులు పడకుండా...

## కపాస్ కిసాన్ యాప్పై అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





*నల్గొండ జిల్లా బ్యూరో*

పత్తి కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా "కపాస్ కిసాన్ యాప్" పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. పత్తి కొనుగోలుకై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా ఏర్పాటు చేసిన "కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించే నిమిత్తం బుధవారం నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఉద్దేశించి ఉదయాదిత్య భవన్ లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత సంవత్సరం రైతులు పత్తి ని అమ్మేందుకు ఆన్ లైన్ లో తప్పు బుకింగ్ చేసుకోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ సంవత్సరం అలాంటి సమస్యలు రాకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు "కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్‌లో రైతులకు సమస్యలు వస్తే సరైన విధంగా సూచించాలని, ఒకవేళ వారికి కూడా అవగాహన లేనట్లైతే తక్షణమే తోటి ఉద్యోగులు, లేదా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరైన విధంగా స్లాట్ బుకింగ్ చేసుకునేలా చూడాలన్నారు. "కపాస్ కిసాన్ యాప్" ప్రకారం పత్తి రైతులు అందరు స్లాట్ బుక్ చేసుకోవాలని, అయితే కౌలు రైతులు మాత్రం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. రైతులందరూ ఒకేసారి జిన్నింగ్ మిల్లులకు పత్తిని తీసుకు రాకుండా నిర్ణీత షెడ్యూల్‌ను రూపొందించాలని, ఇందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. అలాగే ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద హ్యాండ్ హోల్డింగ్ పర్సన్ ను ఏర్పాటు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పత్తి సేకరణకు, ఆన్లైన్ పత్తి సేకరణకు తేడాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. అన్ని విషయాలను ఎప్పటికప్పుడు రైతులకు చేరవేసినట్లయితే రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా పత్తి

మిగతా 3లో

## ఇక్కడనే ఉంటా, ఇచ్చోటనే ఉంటా, జీవితాంతం కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా

### నా తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తా

### ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి





తుంగతుర్తి మేజర్ న్యూస్ : నా తండ్రి కీ.శే. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తానని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి పత్రికా ముఖంగా తెలిపారు. కీ.శే రాంరెడ్డి దామోదర్‌రెడ్డి నివసించిన గడిలో అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రజలు ప్రముఖుల మధ్య విలేకర్ల సమక్షంలో మాట్లాడుతూ నాటు ఓటు హక్కు వచ్చిన ప్రారంభం నుండి ఈ తుంగతుర్తిలోనే నాకు ఓటు హక్కు ఉందని నా జీవితాంతం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తుంగతుర్తిలోని ఈ నివాసంలోనే నా జీవితాంతం ఉండి ప్రజల సేవా కార్యక్రమాలలో పాల్గొంటానని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పాత లింగాల గ్రామం అతనికి జన్మనిస్తే తుంగతుర్తి అతనికి పునర్జన్మనిచ్చిందని అన్నారు. నమ్మిన కాంగ్రెస్ సిద్దాంతం కోసం ఎవరికి తలవంచని రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. తన తండ్రి తనకు రాజకీయపరమైన ఎన్నో విషయాలను తెలిపాడని అన్నారు. ఎంత దుర్మార్గుడైన నీ వెంట ఉంటే ఎందుకు పంపించే వాడివి కాదని అయినా తనను కాపాడమని కోరి వచ్చినప్పుడు ఆపదలో ఉన్నప్పుడు శత్రువైన కాపాడడం మన బాధ్యత అని అన్నారు. ఒకానొక సమయంలో మన కాంగ్రెస్ అభిమానులు అందరూ వెళ్లిపోయారు కదా చివరి వరకు ఎందుకు కూర్చుంటావు నాన్న అని నేను అడిగినప్పుడు నాపై అభిమానంతో వేసిన ఓటర్లు చివరి వరకు ఉంటారు కదా అని తన ఓటర్లపై తనకు గల అభిమానాన్ని తెలిపారు. దామోదర్‌రెడ్డి తన కార్యకర్తలు సుమారు 30 వేల మంది చంద్రబాబు నాయుడు వేసిన శిలాఫలకంపై రక్తం చిందించి శ్రీరామసాగర్ జలాలను తుంగతుర్తి నలొండకు తెచ్చిన అపర భగీరథుడుగా కీర్తి గడించారని అన్నారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడిపాటి నరసయ్య, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, గాంధీనగర్ సీనియర్ నాయకులు బుచ్చిరాములు, అన్నారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కుంచాల ప్రవీణ్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సీనియర్ నాయకులు పెండెం రామ్మూర్తి, పెద్దబోయిన అజయ్, ఎన్ఎస్‌యుఐ యూత్ సంఘ నాయకులు జోహార్, సేవా సంస్థ అనిల్, ఉప్పుల రాంబాబు, ఎనగందుల సంజీవ, వీరబోయిన గంగరాజు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాలింతలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : బాలింతలు తప్పనిసరిగా పరిశుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన పిల్లలు ఆరోగ్య వంతులుగా ఉంటారని ఏసిడిపివో శ్రీలిఖిత, సూపర్‌వైజర్ సోమమ్మ అన్నారు. బుధవారం స్థానిక శ్రీనగర్‌కాలనీలో గల అంగన్‌వాడి కేంద్రం -8లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిరుధాన్యాలు, పోషకాహారం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ సహజాదిభేగం, ఏఎన్ఎం లలిత, పద్మ, ఆశాకార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.


సూర్య విలేకరులు కావలెను

నల్గొండ జిల్లాలోని డిండి, పి.ఏ.పల్లి, దేవరకొండ, కనగల్, దామరచర్ల.

సూర్యాపేట జిల్లాలోని చిలుకూరు, మోతె, అనంతగిరి.

విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# కపాస్ కిసాన్ యాపు పై అవగాహన కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

అమ్ముకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, కాపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్,మద్దతు ధర,పత్తి నాణ్యత ప్రమాణాలు, తదితర వివరాలు తెలియజేసారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ పత్తి కొనుగోలుకై కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన “కపాస్ కిసాన్ యాప్” గురించి వివరించారు. రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన పత్తిని తీసుకురావాలని, జిల్లా వ్యవసాయ అధికారులు ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 71 శాతం పత్తి పంట బుకింగ్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కాగా గత సంవత్సరం 2024-25లో 535766 ఎకరాలలో పత్తి జిల్లాలో పండించగా, 346359 మెట్రిక్ టన్నులు దిగుబడి వచ్చింది. ఇందులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1,81,456 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు ద్వారా 12742 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయడం జరిగింది. గత సంవత్సరం ప్రభుత్వం పత్తికి 7521/-రూపాయలు మద్దతు ధరను ప్రకటించింది. కాగా 2025 -26 సంవత్సరానికి గాను జిల్లాలో 5,68,778 ఎకరాలలో పత్తి పంట సాగు కాగా 572,395 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్ కు రానుందని అంచన వేయడం జరిగింది. ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తికి క్వింటాలుకు 8100 /- రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించింది. ఈ సంవత్సరం పత్తిని కొనుగోలు చేసేందుకు నల్గొండ జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గుర్తించింది. 8 నుండి 12 శాతం తేమ మించకుండా రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలి. ముందుగా వ్యవసాయ శాఖ పత్తి పంటలను నమోదు చేస్తుంది. అనంతరం “కపాస్ కిసాన్ యాప్” ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చు. పత్తిని అమ్మిన మొత్తాన్ని పొందేందుకు రైతులు బ్యాంకు ,ఆధార్ కార్డుల జిరాక్స్ పత్రాలను, వివరాలను ఇవ్వాల్సి ఉంటుంది. మార్కెటింగ్ శాఖ వరంగల్ రీజియన్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఛాయాదేవి, డీఏవో శ్రవణ్ కుమార్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# క్షయరహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యం



హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్ః క్షయరహిత సమాజం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లింగ గిరి గ్రామంలో పిహెచ్‌సి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఛాతి ఎక్స్‌రే శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం,తేమడలో రక్తజీరలు, రాత్రి వేళ్లలో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందన్నారు. ఎక్స్‌రే శిబిరంలో 147 మందికి పరీక్షలు నిర్వహి ంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి పద్మ,పిహెచ్ఎన్ నూర్జహాన్‌భేగం, కో ఆర్డినేటర్ ప్రసాద్, మాధవరెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ,ఉదయగిరి శ్రీనివాస్, సూపర్‌వైజర్ మమత, అలివేలు మంగా, ప్రశాంతి, గ్రామపంచాయతీ కార్యదర్శి సోహెల్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయండి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడగటానికి వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన బిఆర్ఎస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ బాకీ కార్డును ఇంటింటికి



తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఏ మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిప్పికొట్టడం ఖాయమన్నారు. కార్యక్రమ ంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కెఎల్ఎన్‌రెడ్డి, గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కీత రామారావు, మాశెట్టి శ్రీహరి,పెండెం వీరయ్య, పెండెం వెంకటరాములు, రామ్‌సెదులు, గాలి రామకృష్ణ,కర్నాటి నాగిరెడ్డి,నల్లపాటి భాస్కర్, బొలిశెట్టి సుధీర్, పంగా వీరస్వామి, మాజీ ఎంపిటిసి మేకల స్రవంతిశోభన్‌బాబు, కడియం స్వప్న, కడియం నళినివెంకటరెడ్డి, కుక్కునూరి అంజయ్య, బానోతు వెంకటేశ్వర్లు,ప్రధాని సైదులు, ఏల్గూరి సత్యనారాయణరెడ్డి, మామిడి వెంకటేశ్వర్లు,మేకల వెంకటేశ్వర్లు,చామకూరి అంజిగౌడ్,చవ్వ అనిల్,ధారవత్ నారాయణ,కేశగాని నాగయ్య, దొంతగాని రాంబాబు, వాంకుడోతు యల్లయ్య, ముంగి అచ్చయ్య,మధు,గడ్డం అనిల్,బెక్కం విజయ్, నరేష్,పెండెం వినోద్,షేక్ రాజ్‌మహ్మద్,బండ్ల గోపాల్,కానుగు నగేష్, పెండెం సుందరయ్య పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత భారత్ దిశగా స్కోప్ సంస్థ అడుగులు



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః భారతదేశంలో బాల్య వివాహాల సంఖ్య ఘననీయంగా తగ్గుముఖం పట్టిందని తాజగా విడుదల చేసిన నివేదిక ప్రకారం స్పష్టం చేసింది. బాలికల వివాహాలు 69%, బాలుర వివాహాలు 72% తగ్గాయని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ విడుదల చేసిన టిప్పంగ్ పాయింట్ టూ పాయింట్ జీరో నివేదిక వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలో జే ఆర్ సి భాగస్వామిగా పనిచేస్తున్న స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెస్సివ్ ఎడ్యుకేషన్ సంస్థ జిల్లా యంత్రాంగం, గ్రామ పెద్దలు, కమ్యూనిటి వర్కర్లతో కలిసి గత 3సంవత్సరాలలో 947 బాల్య వివాహాలు అడ్డుకుంది. ఈ నివేదికను జేఆర్‌సి భాగస్వామి ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ లీగల్ ఆక్షన్ అండ్ బిహేవియర్ చేంజ్ ఫర్ చిల్డ్రన్ రూపొందించింది దేశవ్యాప్తంగా 450 జిల్లాలో పనిచేస్తున్న 205 పైగా ఎన్‌జీఓలు భాగస్వాములుగా ఉన్న జీఆర్‌సి బాలల పరిరక్షణ కోసం కృషిచేస్తుంది.

**బాల్యవివాహాలను ఆరికట్టడమే ప్రధాన లక్ష్యం**
**– స్కోప్ అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న**

ప్రతి గ్రామంలో అధికారులతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు నిత్యం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చదువు, చైతన్యం చట్టబద్ధమైన జోక్యం ద్వారా ఈ నేరాన్ని 2030నాటికి పూర్తిగా నిర్మూలించోచ్చని ఈ నివేధిక స్పష్టం చేస్తున్నట్లు అన్నారు. ప్రతి పిల్లవాడికి తన కళలు నేరవేర్చుకునే స్వేచ్చ ఉండాలని అన్నారు. బాల్య వివాహ ముక్త్ భారత్ ఉద్యమం పై ప్రజల్లో అవగాహన ఎలా ఉందని విశ్లేషించిన ప్రకారం.. 99శాతం మంది ప్రజలు ఎన్‌జిఒలు, పాఠశాలలు పంచాయితీల ద్వారా తెలుసుకున్నట్లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2024లో ఉద్యమం ప్రారంభించినట్లు తెలిపారు. విద్యారంగంలో 6నుండి 18సం॥ల వయస్సుగల బాలికలు హజరవుతున్న గ్రామాల శాతం 31, బిహార్‌లో 9శాతం మహారాష్ట్రలో 51శాతం ఉందని వెల్లడించారు.

***విద్యలో ప్రధాన అడ్డంకులు***

పేదరికం 88శాతం, అవసరమైన వసతుల లోపం 47శాతం భద్రత సమస్యలు 42శాతం, రవాణ లభ్యత లేకపోవడం 24శాతం ఇవే బాల్యవివాహాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి.

***జేఆర్‌సి జాతీయ సమన్వయ కర్త రవికాంత్ మాట్లాడుతూ..*** ఈ నివేధిక ద్వారా దేశ వ్యాప్తంగా చేపట్టిన నిరోధించడం, రక్షణ, శిక్షవిధానం ద్వారా చట్టపరమైన భయం కలిగించగలిగితే బాల్యవివాహలను పూర్తిగా నిర్మూలించవ చ్చని దృడంగా తెలిపారు. ఈ నివేధిక కోసం దేశంలోని 5రాష్ట్రలలో 757 గ్రామాల నుంచి జాబితా సేకరించారు. ప్రాంతీయ, సామాజిక, సాంస్కృతిక వివిధ సేవా కార్యకర్తలతో సమాచారాన్ని సేకరించినట్లు వెల్లడించారు.

***బాల్య వివాహ నిరోధక చట్టం కఠినంగా అమలు చేయాలి***
***–స్కోప్ మండల కోఆర్డినేటర్ బాతరాజు నర్సింహ రాజు***

బాల్యవివాహ నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. వివాహాలకు తప్పని సరిగా రిజిస్టర్ చేయాలని విధానం అమలు పరచాలి. బాల్యవివాహ ముక్త్ భారత్ పోర్టల్ పై గ్రామలలో అవగాహన కల్పించాలి. ప్రతి సంవత్సరం జాతీయ బాల్యవివాహ వ్యతిరేఖ దినోత్సవం ప్రకటించాలని బాతరాజు నర్సింహరాజు ప్రభుత్వన్ని కోరారు.

# శివరత్నమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన పలువురు ప్రముఖులు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య తల్లి అంబటి శివరత్నమ్మ మరణించడంతో బుధవారం ఆమె దశదిన కర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,పీఎంపీ,ఆర్ఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వర్ రావ్. గౌరవ అధ్యక్షుడు పునుగొంటి హనుమంతరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఫిషికే నర్సింగ రావు, మండల అధ్యక్షుడు పెండెం రవి, మాజీ ఎంపిపి బొరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, చాడ భాస్కర్ రెడ్డి, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, పడాల శ్రీకాంత్, కుటుంబ సభ్యులు అంబటి వినోద్ కుమార్, డాక్టర్ శ్వేత, విద్యాసాగర్, డాక్టర్ కరుణాసాగర్, గ్రామీణ వైద్యులు దుగ్యాల రవికుమార్, బొడ్డు కృష్ణ, కసిర బోయిన బాలయ్య, కళ్యాణి కృష్ణ, చిలివేరు రవి, జర్నలిస్టులు పాల్గొన్నారు

# నిజాయితీ నిరూపించుకోవాలి

మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ ః యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి మూడ్రోజుల క్రితం నోరు విప్పారు. నల్లమలలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా యురేనియం తవ్వకాలకు అనుమతీయబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఉభయసభల్లో ఏకవాక్య తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సీఎం మరో అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడ్డనాటి నుంచీ ఎవరికీ, ఏవిధమైన అనుమతులూ యివ్వలేదన్నారు. ఇక మీదట ఇవ్వబో మనీ తెలిపారు. ఆలస్యంగానైనా సీఎం స్పందించడం, ప్రభుత్వ వైఖరి చెప్పడం శుభపరిణామం. రాష్ట్రాన్ని చుట్టు ముట్టిన యురేనియం ముప్పుపై పోరు చేస్తున్న జనావళికి ఈ పరిణామాలు నైతికబలాన్నిస్తాయ నడంలో సందేహం లేదు. అదే సందర్భంలో ఇక అంతా రాష్ట్ర సర్కారే చూసుకుంటుందిలే.. అనే భ్రమలూ అక్కర్లేదని పర్యావరణ వేత్తలూ రాజకీయ విశ్లేషకులూ హెచ్చరిస్తున్నారు. అందుకని ఇప్పటికిప్పుడే ప్రభుత్వాన్ని అనుమానించలేం. కానీ ఆ వైపు సర్కారు నుంచి ఆచరణాత్మక అడుగులు అవసరం. ఈ ప్రకటనలకు మూడ్రోజుల ముందూ తర్వాతా కేంద్రం తన పని తాను చేసుకుపోతూనే ఉన్నది. ’సేవ్ నల్లమల’ పేరుతో బయటా, సోషల్‌మీడియా వేదికగానూ వ్యక్తమవుతున్న నిరసనలను ఖాతరు చేయడం లేదు. అందుకు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు(అటవీ, పర్యావరణ, మైనింగ్) అవసరమైన సాయం చేస్తూనే ఉన్నాయి. సమస్య రాష్ట్రమంతా రగులుతున్న ఈ దశలో ముఖ్యమంత్రికి తెలియకుండా ఈ పని జరుగుతున్నదనుకోలేం. ఉభయ సభల్లో ఏకగ్రీవ తీర్మానం చేసిన రోజు కూడా యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) బృఎందం అధికారులు నాగర్‌కర్నూల్ సందర్శించారు. స్వయంగా యూసీఐఎల్ లోగోతో ఉన్న వాహనంలోనే ఢిల్లీ నుంచి అధికారులు ఇక్కడ కాలుమోపారు. అటకాయించి నిలదీసిన ఆందోళనకారులకు, ప్రశ్నించిన మీడియాకు మాత్రం మొక్కలు, తొక్కలకోసమొచ్చామని బుకాయించారు. ఆయుర్వేద మందుల తయారీకవసరమయ్యే మొక్కల పరిశీలన, పరిశోధనలు చేస్తున్నట్టు నమ్మబలికారు. ఆ మరుసటి రోజు కూడా ఈ ప్రాంతంలో కేంద్రానికి చెందిన ఓ హెలికాప్టర్ ఏరియల్ సర్వే చేసిందని స్థానికులు చెబుతున్నారు. వెయ్యిమీటర్ల లోతులో వేసిన బోర్ల నుంచి నీళ్లూ మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. భూ సేకరణకు రహస్య సర్వేలు కొనసాగుతూనే ఉన్నాయి. కేంద్రం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, ఏకపక్షంగా పోతున్నదని ఐదేండ్ల పాలనలో అర్థమైంది. రాజ్యాంగ వ్యవస్థల్ని నిర్వీర్యం చేసింది. కార్పొరేట్ అనుకూల విధానాలను మరింత వేగంగా అమలు చేసింది. ఫలితంగానే దేశ ప్రజలు నేడు మాంద్యంలోకి నెట్టబడ్డారు. తాజాగా యురేనియం తవ్వకాలూ వారి ప్రయోజనాల కోసమేనని ప్రజలూ రాష్ట్ర ప్రభుత్వమూ గ్రహించాలి. భూమి లోపల ఉన్న ఈ అణుధార్మిక పదార్థం ఓసారి బయటకొస్తే సంభవించే ముప్పును ఎవ్వరూ ఆపలేరు. యురేనియం అనుభవాలను ప్రత్యక్షంగా చవిచూసిన ధనిక దేశాలు వాటి తవ్వకాల నుంచి క్రమంగా తప్పుకుంటున్నాయి. అగ్రరాజ్యం అమెరికా కూడా 1982 తర్వాత ఈ తవ్వకాలను దాదాపు నిలిపేసింది. తవ్వకాలకు వ్యతిరేకంగా ఆ దేశంలో పెద్దఎత్తున ఉద్యమాలూ సాగాయి.

# ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన చిన్నారులు



హాలియా, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యేచే కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన మా చిన్నారులు పాతనబోయిన సుదీక్ష దుర్గ, పాతనబోయిన వికాస్ దుర్గ హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మొక్కను నాటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, అనుముల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుముల తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఒక్వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యా సంస్థల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, డబ్బు యాదగిరి గౌడ్, గడ్డంపల్లి వినయ్ రెడ్డి, పగడాల నాగరాజు, పిల్లి ఆంజనేయులు, కోట నాగిరెడ్డి, సల్ల హనుమంతు రెడ్డి, ఇరుమాది వెంకట్ రెడ్డి, మేకల శ్రీకాంత్, ఐతగోని సతీష్, కురాకుల శివ, పగిళ్ల లోకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కస్తూరిబా బాలికల విద్యాలయంను అకస్మికంగా అడిషనల్ కలెక్టర్ తనిఖీ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలోని కస్తూరిబా బాలికల విద్యాలయం ను నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అయిన అమిత్ నారాయణ సందర్శించి పాఠశాల మొత్తము కలియతిరిగి విద్యార్థులతో మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలకు ఏమేమి అవసరాలు ఉన్నాయో గుర్తించి వాటి వెంటనే పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హైమావతికి సూచించడం జరిగినది. పాఠశాలకు ఒక కిచెన్ రూమ్ గ్రౌండ్ లెవెల్ చేయటం, ఎలక్ట్రిసిటీ ప్రాబ్లమ్స్ సరి చేయడం, డ్రైనేజీ వ్యవస్థను సరిచేయడం, గ్రౌండ్ లెవెలింగ్ చేయడం సరి అయిన వాటర్ ఫెసిలిటీ కలగజేయాలని వారిని కోరడం జరిగింది, తర్వాత తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులు యొక్క ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు మంచిగ చదువుకోవాలని నీకు కావలసిన వసతులన్నీ మేము త్వరలోనే పూర్తి చేస్తామని తెలియపరచడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి, మండల విద్యాశాఖ అధికారి గుండా కృష్ణమూర్తి, అనుముల మండల తాసిల్దార్ రఘు, కేజీబీవీ స్పెషల్‌ఆఫీసర్ హేమావతి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మలకు ఫించను సదుపాయం కల్పించాలి

## - పంతంగి మధనాచారి




చౌటుప్పల్, మేజర్ న్యూస్ః 50 సం॥రాలు నిండిన ప్రతి విశ్వకర్మకు ఫించను సదుపాయం కల్పించాలని విశ్వకర్మ మనుమయ సంఘం పట్టణ కమిటి అధ్యక్షులు పంతంగి మధనాచారి పేర్కొన్నారు. బుధవారం సంఘ సభ్యులుగా ఉండి అనారోగ్యంతో బాధపడుతున్న పోలోజు మల్లయ్యచారికి సంఘం తరుపున 4000 రూ॥లు ఆర్థిక సహయం ఆయన అందించారు. ఈ సందర్భంగా మధనాచారి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు విశ్వకర్మలను అదుకోవాలన్నారు. వృత్తిని నమ్ముకోని జీవనాధారం చేసే విశ్వ కర్మలకు ఆర్థిక చేయుత నిచ్చి ప్రోత్సహించాలన్నారు. రాబోయే తరాలు వృత్తి చేపట్టాలంటే ప్రభుత్వం విశ్వకర్మ ఫేడరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శశిభూషన్ చారి గౌరవ అధ్యక్షులు శానకోండ రాజు చారి, మండలోజు బిక్షమాచారి, మల్లయ్య చారి, విశ్వరూప చారి, శ్రీనివాస్ చారి వీరాచారి, మచ్చగిరి చారి, నర్సింహాచారి, శివకుమార్ చారి, లక్ష్మణ్, సురేష్ చారి, సంఘసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నోముల భగత్ కుమార్



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణం, పేరూర్ రోడ్, కే ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు అనుముల మండలం పేరూరు గ్రామం.. కీ. శే, గుమ్మ గోపయ్య-మంగమ్మ కుమారుడు శంకర్ యాదవ్-రూప వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూ-వరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య,పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, చేగొండి కృష్ణ యాదవ్, 12వ వార్డు ఇంచార్జ్ మాతంగి కాశయ్య, మాజీ దేవాలయం చైర్మన్ రాయణబోయునా రామలింగయ్య, పట్టణం యూత్ అధ్యక్షుడు పగడోజు సైదా చారి, మాజీ సర్పంచ్ యడవెల్లి నాగరాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన పాల్వాయి స్రవంతి



మునుగోడు, మేజర్ న్యూస్ : మాజీ మంత్రివర్యులు, బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుని బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి మర్యాదపూర్వకంగా కలసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, స్థానిక రాజకీయ పరిణామాలు, మహిళా శక్తీకరణపై చర్చలు జరిపారు.పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఆదరణ పొందాయని అన్నారు.రాబోయే రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందనీ ఆకాంక్షిం చారు. ఆమె వెంట పాల్వాయి వెంకట్ రెడ్డి, రాజు, శ్యాము, శ్రవణ్, రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా మూడు తరాల కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో మూడు తరాలకు చెందిన సురిగి కుటుంబ సభ్యులు మంగళవారం రాత్రి ఒకే వేదికపై కలసి ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ పెద్దల సాన్నిధ్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆనందోత్సాహాలతో సాగింది. పెద్దలు తమ అనుభవాలను పంచుకుంటూ యువతకు కుటుంబ ఐక్యత, సంప్రదాయాల విలువలను వివరించారు.కుటుంబానికి సంబంధించిన పాత జ్ఞాపకాలను స్మరించుకుంటూ



అందరూ పరస్పరం ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. పిల్లలు, యువత, పెద్దలు కలిసి సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకను మరింత రంగురంగులుగా మార్చారు. ఈ సందర్భంగా కుటుంబ పెద్దలు సురిగి వారసత్వం, బంధుత్వ బలం, ఐకమత్యం కొనసాగించాలని సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కుటుంబ సభ్యులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని జమస్థాన్ పల్లి గ్రామానికి చెందిన అందుగుల కుశ గత నెల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి తన ప్రగాఢ సానుభూతినీ తెలిపారు.అనంతరం తమ వంతుగా రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయంను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పంపించారు.అట్టి నగదును బుదవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. ఫోన్‌లో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి, నాయకులు జాజుల స్వామి గౌడ్, జాజుల శంకర్,జీనుకుంట్ల ముత్యాలు, అందుగుల యాదయ్య, జాజుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పోన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యాలు చేసిన మంత్రి పోన్నం ప్రభాకర్ భహిరంగ క్షమాపణ కోరాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొయ లింగస్వామి అన్నారు. పట్టణ కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మంత్రి పోన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ.. అడ్లూరి లక్ష్మణ్‌పై ఈగవాలిన మాదిగలు సహించరని తెలిపారు.వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు తీవ్రంగా ఉద్యమం మలిచి ఆందోళన చేపట్టి పొన్న ప్రభాకర్ ను పదవి నుండి బర్తారఫ్ చేసేదాక పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో తూర్పింటి యాదయ్య, ఎంఆర్‌పిఎస్ పట్టణ కమిటి అధ్యక్షులు ఎర్ర శంకర్, ఆరుట్ల లింగస్వామి, మండల కమిటి అధ్యక్షులు చిమకండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, ఎర్ర ఆర్జున్, ఎర్ర విఘ్నేష్, బొయ కిరణ్ కుమార్ పాల్గోన్నారు.

# బాలికలు చైతన్యవంతులు కావాలి

## కలిగిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్ఐలు నాగరాజు, నీలిమ



నూతనకల్, మేజర్‌న్యూస్ : బాలికలు చైతన్యవంతులు కావాలని, కలిగిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఏ రకంగానైనా వేధింపులు జరిగితే వెంటనే ఫిర్యాదు చేయగలిగే ధైర్యాన్ని కూడగట్టుకుని తమదైన జీవితంలో ముందుకు సాగాలని స్థానిక ఎస్సై నాగరాజు, షీ టీమ్స్ ఎస్సై నీలిమలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బాలబాలికలకు సూర్యాపేట జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలికల చైతన్యం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బాలికలు ఉన్నత స్థానాలకు ఎదగడానికి ప్రతి ఒక్కరూ తోడ్పాటున అందిస్తున్నారని, ప్రభుత్వాలు చక్కని వసతితో కూడిన నాణ్యమైన విద్యా సౌకర్యాలు కల్పిస్తున్నదని కావున ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని,ఆ బాధ్యత మనందరి పైన ఉన్నదని పేర్కొన్నారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని అలాగే క్రీడల వైపు మొగ్గు చూపాలని ప్రతి అంశంలో ముందుండాలని తెలిపారు. అనంతరం బాలికల అభ్యున్నతి, పురోగతి మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాములు నాయక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, షీ టీం సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న వరి, పత్తి చేన్లు

# రైతులకు ఇంకా తీరని యూరియా కష్టాలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చామ్లేడు గ్రామంలో అకాల వర్షాల కారణంగా చేతికి వచ్చిన వరి పంట నేలకొరిగి, అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. పంటలు కోత దశలో ఉన్నప్పుడు వర్షాలు కురవడం వల్ల, పంట నూర్పిడికి సిద్ధంగా ఉన్న వరి చేలు ఒరిగిపోయి, వడ్లు రాలిపోతున్నాయని, రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. భారీ వర్షాల వల్ల పత్తి పంటకు తీవ్ర నష్టం జరుగుతుంది, కోత సమయానికి వర్షం వస్తే పత్తి కాయలు తడిసి, రంగు మారి, కుళ్ళిపోతాయి. దిగుబడి తగ్గి, పత్తి నాణ్యతను దెబ్బతీసి, పంట మొత్తం నాశనం అయ్యేలా చేస్తుంది, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటారు. ఎంతో శ్రమించి, పెట్టుబడులు పెట్టినా వర్షాల కారణంగా పంట నష్టపోవడంతో రైతులు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఒకపక్క యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులు యూరియా కోసం సరఫరా కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలలో నిలబడుతున్నారు. ప్రభుత్వం సమన్వయ లోపంతో వ్యవహరిస్తోందని విమర్శలు వస్తున్నాయి.

# ఘనంగా పోషణ మాసం కార్యక్రమం నిర్వహణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచినీరు,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ఇవ్వడం శ్రేయస్కరమనే విషయంపై గర్భిణీలకు,బాలింతలకు అవగాహన కల్పించడంతోపాటు గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ. నరసింహారావు, సిడిపిఓ శ్రీవాణి, ఏసీడీపీఓ సాయి గీత, మెడికల్ ఆఫీసర్ నిఖిల్, సూపర్వైజర్ లు మంజులత, పద్మ,పోషన్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ పై మండిపడ్డ దళిత సంఘం నాయకులు




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ గుర్రంపోడ్ మండల కేంద్రంలలో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ మాదిగలు అంటే అంత చులకన భావం ఉండడం ఎంతవరకు సమంజసమని పొన్నం ప్రభాకరు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్మన్‌ను దున్నపోతు అనాల్సిన అవసరం ఏముంది అసలు ఎందుకు అనాల్సి వచ్చింది అన్నారు. పొన్నం ప్రభాకర్ అన్న వ్యాఖ్యలకు మంత్రి అట్లూరి కంట తడపెట్టే అంతలా బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల తరపున ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అట్లూరిపై ఈగ వాలిన ఊరుకోమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోలేని శ్రీనివాస్ మాదిగ, విహెచ్ పిఎస్ జిల్లా కన్వీనర్ కొమ్ము హరికుమార్ మాదిగ, బొంగరాల శ్రీనివాస్ మాదిగ, పోలేని నరసింహ మాదిగ, దున్న ఈదయ మాదిగ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బత్తుల విప్లవ్ కుమార్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ః మునుగోడు శాసన సభ్యులు కొమటిరెడ్డి రాజ్‌గొపాల్ రెడ్డికి మనుమరాలు జన్మించిన శుభ సందర్భంగా హైదరాబాద్ ఆయన నివాసంలో కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బత్తుల విప్లవ్ కొనుగోలు చేసిన నూతన వాహనాన్ని ఎమ్మెల్యే కొమటిరెడ్డి రాజ్‌గొపాల్ రెడ్డి నడిపి విప్లవ్‌కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘ జిల్లా కమిటి అధ్యక్షులు పాశం సంజయ్ బాబు, కాంగ్రెస్ పట్టణ కమిటి అధ్యక్షులు సుర్వి నర్సింహ, అయ్యప్ప దేవస్థాన కమిటి అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, మాజీ కౌన్సిలర్‌లు కోయ్యడ సైదులు, అంతటి బాలరాజు, కోరగోని లింగ స్వామి,షాదిఖాన చైర్మన్ ఎండి కరీమ్ మాజీ ఉప సర్పంచ్ పాక చిరంజీవి నాయకులు కోండూరు వెంకటయ్య, రావుల స్వామి, తూర్పునూరి రవి బోంగు శ్రీనివాస్, కేతరాజు రాజు తదితరులు పాల్గోన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో

# ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ పేర్ల బాలు, మామిడాల రవికుమార్‌ల ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి సూచనల మేరకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్, కరెంట్ అఫైర్స్ మంత్లీ మ్యాగజిన్ మెటీరియల్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, అభి, శ్రీనివాస్, ఇరాటి విజయ్ కుమార్, మధు యాదవ్, శేఖర్, అనిత, శ్రావణి, మమత, కావ్య తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# సమతుల్య ఆహారంతో ఆరోగ్యవంతమైన జీవనశైలి

### సిడిపిఓ లావణ్య కుమారి

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని కొనసాగించవచ్చని సిడిపిఓ లావణ్య కుమారి అన్నారు. బుదవారం మండలంలోని పలివెల, వెల్మకన్నె గ్రామాలలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మనకు స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం వలన రక్తహీనత రాకుండా కాపాడుతయన్నారు. వాటిలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. అలాగే సిరిధాన్యాలైన కొర్రలు, అరికెలు, సామలు, ఊదలు, అండు కొర్రలు గురించి, వాటిని తినడం వల్ల క్యాన్సరు, బిపి, షుగరు రాకుండా మనము జాగ్రత్త పడవచ్చునీ తెలిపారు. చిరుధాన్యాలైన రాగులు, సజ్జలు, జొన్నలు తీసుకోవడం వలన వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునని గర్భిణీలకు, బాలింతలకు వివరించారు. అనంతరం ఐసీపిఎస్ కార్యకర్త రాము గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయటం జరిగిందనీ, 18 సంవత్సరాల లోపు పిల్లలకు బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. చిన్న వయసులో బాల్య వివాహం జరిగితే కలిగే అనర్థాల గురించి, బాలికల సంరక్షణలో తల్లి పాత్ర కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మిరియాల నాగమణి, హైస్కూల్ హెడ్మాస్టర్ తాళ్ళ శ్రీనివాస్, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మానస, నరసింహ, వెంకటేశ్వర్లు, సావిత్రి, ప్రియాంక, అంజీల, సంతోష, జయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, అరుణ, పుష్పలత, ఆశ ధనమ్మ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.



సూర్య



# పార్టీ ఆదేశిస్తే జెడ్పిటిసి బరిలో బుషిపాక గణేష్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు జెడ్పిటిసి అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ ఆదేశిస్తే పోటీ చేయడానికి సిద్ధమని ఆ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు బుషిపాక గణేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముషిపట్ల గ్రామానికి చెందిన గణేష్ 15 సంవత్సరాలుగా సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమంతో పాటు, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన తనకు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దలను విజ్ఞప్తి చేశారు. మోత్కూరు జడ్పిటిసి స్థానం ఎస్సీ జనరల్‌గా రిజర్వ్ కావడంతో ఆ సామాజిక వర్గం బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ ఎంపీటీసీ దాచారంకు చెందిన సూరారం యాదగిరి, రాగి బావి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య కూడ ఆశావాహులుగా ఉన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే సామేల్ కుమారుడు మందుల సూర్య కిరణ్, పర్రెపాటి యుగంధర్, ఇటికాల చిరంజీవి, బుషిపాక నర్సింహ తదితరులు బరిలో ఉన్నట్లు తెలుస్తుంది. బిజెపి, సిపిఐ, ఇతర పార్టీల నుంచి కూడా జెడ్పిటిసి అభ్యర్థుల కసరత్తు జరుగుతుంది. ఐదు స్థానాలు ఉన్న ఎంపీటీసీ రిజర్వేషన్ల లో పొడిచేడు ఎస్సీ జనరల్, దాచారం బీసీ మహిళ, దత్తపుగూడెం, ముషిపట్ల జనరల్, పాటిమట్ల బీసీ జనరల్‌గా రిజర్వ్ అయ్యాయి. రిజర్వేషన్లపై హైకోర్టులో ఉన్న విచారణతో ఎన్నికల సమరం ఆధారపడి ఉంది.

# ఇల్లులు కోల్పోతున్న బాధితులను పరామర్శించిన రచ్చ శీను, కర్రె ప్రవీణ్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణం నుండి పాతగుట్ట వరకు నూతనంగా రోడ్డు విస్తరణలో భాగంగా ఇల్లు కోల్పోతున్నటువంటి బాధితులను పరామర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదు కానీ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తూ రోడ్డు మార్కింగ్ చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం ఎందుకంటే గతంలో కూడా పట్టణంలో రోడ్డు విస్తరణ జరిగింది. అప్పుడు బాధితుల యొక్క వివరాలు నమోదు చేసుకొని వీరికి నష్టపరిహారం చెల్లించడం జరిగింది. అప్పుడు ఏ విధంగా అయితే నష్టపరిహారం చెల్లించారో అదేవిధంగా వీరికి కూడా నష్టపరిహారం చెల్లించాలి. చాలామంది ఇల్లులు సగం పైగా కోల్పోతున్నారు. వీరికి నష్టపరిహారం చెల్లించి రోడ్డు విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలో బాధితులతో భారీ నిరసన కార్యక్రమం చేసి ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమౌళి, పట్టణ మాజీ అధ్యక్షులు బోనగిరి శ్యాంసుందర్, పట్టణ కార్యదర్శిలు ఆలేటి కర్ణ, పాలుగుల సురేష్,సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీను రంగసత్యం, బొమ్మగానీ రాజమణి, తాళ్ల భాస్కర్ రెడ్డి, సుదుగు రాజిరెడ్డి, అశోక్, బంధారపు మల్లేష్ గౌడ్, రంగా రేఖ, నల్ల వాసుదేవ రెడ్డి, బోడ సురేష్, వాల్మీకి అజయ్, బుచ్చిబాబు, ఆకుల దేవేందర్, నాగేందర్, శివరాత్రి అనిల్, రాపోలు నవీన్, సంద ప్రవీణ్, వంశి, భోగా అజయ్ తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్‌లోకి పెద్ద ఎత్తున వలసలు

## ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : టిఆర్ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున వలసలు వస్తున్నాయని ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం దయ్యం మండ తండా మంచిరోని మామిల్లు, బాబుల్ తండా గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ బిజెపి నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వీరికి గొంగిడి మహేందర్ రెడ్డి టిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియా దొరకడం లేదని రైతులకు రైతు బీమా, రైతు భరోసా, రైతుబంధు రావడంలేదని అన్నారు. అనేక సమస్యలతో రాష్ట్రం సతమతమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో సామాన్యులు, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చుకోలేక పోయిందని అన్నారు. తిరిగి రానున్న కాలంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, సీఎం తిరిగి కేసీఆర్ అవుతారని ఆయన అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుంచి అనేక ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున టిఆర్ఎస్లోకి వలసలుగా వస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం దయ్యం బండ తండ, బాబుల్ తండా, మంచిరోని మామిడి గ్రామాల నుండి సుమారు 200 మంది కాంగ్రెస్, బిజెపి నుండి వచ్చారని వారంతా బిఆర్ఎస్ పార్టీలో చేరారని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు రమేష్ యాదవ్, మహేందర్ నాయక్, తాటికొండ రాజు, మాడోత్తు సుమన్, సుధాకర్, సతీష్ రెడ్డి, తాటికొండ అజిత్, శ్రీనివాస్ నాయక్, అమరేందర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, తిరుపతిరెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజాయ్‌మెంట్ సర్వేను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డిఓ






నూతనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న ఎంజాయ్మెంట్ సర్వేను సూర్యాపేట జిల్లా ఆర్డీవో వేణు మాధవ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతులతో సర్వే నిర్వహణ గురించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్వే సిబ్బందితో మాట్లాడి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సర్వే నెంబర్లోని పూర్తి విస్తీర్ణమును తప్పకుండా సర్వే నిర్వహించి రైతుల వారిగా విస్తీర్ణమును నమోదు చేయాలని జిపిఓలను ఆదేశించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను, సాదాబైనమాల రెగ్యులరైజేషన్ గురించి సిబ్బంది, జిపిఓలతో సమావేశం నిర్వహించి వెంటనే ఫైల్స్ అన్నింటిని సిద్ధం చేసి నిర్ణయిత వ్యవధిలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐలు, జిపిఓలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల శ్రేయస్సు ప్రధానంగా కృషి

## ఆయా విభాగాలకు పరిశీలించి అధికారులకు సూచనలు చేసిన ఆలయ ఈఓ గుగులోతు రవి





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానంలో ఆయా విభాగాలను పరిశీలించి అధికారులకు సూచనలు చేసి ఆదేశాలు ఇచ్చినందుకు కార్య నిర్వహణ అధికారి గగులోతు రవి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గుగులోతు రవి వీరు కొండపైన మెట్ల మార్గము యందలి లైటింగ్ ఏర్పాట్లు, పారిశుభ్రత నిర్వహణ, జలప్రసాదము ప్రసాద విక్రయవిభాగము మొదలగు విభాగములు దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులు, ఇంచార్జి డిప్యూటీ డిప్యూటీ ఈఓ, ఏఈఓలతో కలిసి పరిశీలించారు. ప్రసాదముల టికెటింగ్‌కు ఏర్పాటు చేయబడిన కియోస్క్ మిషన్ గత రెండు, మూడు రోజుల నుండి పని చేయక పోవుట వలన వెంటనే టెక్నీషియన్స్ పిలిపించి సాంకేతిక సమస్యలు తొలగించి భక్తులకు అందుబాటులో తీసుకువచ్చారు. వాటి పనితీరును నిశితముగా పరిశీలించి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిశీలన చేయవలసినదిగా సంబంధిత అధికారులను ఆదేశించియున్నారు. మెట్ల మార్గములో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలుగకుండా త్వరిత గతిన పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాట్లు గావింపవలసిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించియున్నారు. భక్తులకు త్రాగునీటి కొరకు ఏర్పాటు చేయబడిన జలప్రసాదములను పరిశీలించి నాణ్యత ప్రమాణములతో కూడిన స్వచ్ఛమైన త్రాగునీటిని భక్తులకు నిరంతరము సరఫరా చేయవలయునని, ముఖ్యముగా భక్తులు సేదతీరే ప్రదేశములో అధిక ప్రాధాన్యతగా జలప్రసాదములను ఏర్పాటు చేయవలయునని ఇంజనీర్ అధికారులను ఆదేశించారు.

# డిజిటల్ లెర్నింగ్‌తో విద్యార్థులకు బోధన చేయాలి

హుజూర్‌నగర్ టౌన్, మేజర్‌న్యూస్ : డిజిటల్ లెర్నింగ్‌తో విద్యార్థులకు బోధన చేయాలని మండల విద్యాధికారి సైదానాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం పట్టణంలోని శ్రీగురుకులం పాఠశాల నందు డివిజన్ పరిధిలోని గణిత, భౌతిక, రసాయనశాస్త్ర ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ బోధనపై శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ బోధనతో అభ్యసన కార్యక్రమాన్ని అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతంగా మెరుగుపర్చుకుని అభ్యసనలో, బోధనలో వినియోగించాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి బీరెడ్డి శ్రీనివాసరెడ్డి, రిసోర్స్ పర్సన్ షేక్ జాఫర్, సిఆర్పీలు సైదులు, బ్రహ్మం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

